# పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 04 అక్టోబరు, 2025 | పేజీలు :06





ఎడపల్లిలో

# నేడే సద్దుల బతుకమ్మ

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆచారానికి భిన్నంగా దసరా పండుగ తరువాత సద్దుల బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించడానికి సర్వం సిద్ధమైంది. సుమారు 65ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఈ ప్రత్యేక సంప్రదాయం నేడు కొనసాగనుంది. సాధారణంగా దసరాకు ముందు బతుకమ్మ పండుగ నిర్వహిస్తే, ఎడపల్లిలో మాత్రం దసరా అయిదు రోజుల తరువాత నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి దసరా తరువాత మూడో రోజు బతుకమ్మ వేడుకకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

## ఆలస్యం వెనుక రెండు భిన్న కథ-నాలు...

ఎడపల్లిలో బతుకమ్మ ఆలస్యంగా జ రగడం వెనుక స్థానికంగా రెండు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ కథనాల ఆధారంగానే ఈ సంప్రదాయాన్ని నేటికి కొనసాగిస్తున్నారు.

## ఆడపడుచుల సమక్షం కోసమే...

దసరా పండుగకు ప్రతి ఇంటి ఆడపడుచులు అత్తవారింటి నుంచి పుట్టింటికి వస్తారు. ఒకవేళ దసరాకు ముందే బతుకమ్మ నిర్వహిస్తే, ఆడపడుచులందరూ వచ్చే అవకాశం ఉండదు. ఈ ప్రాంతాన్ని పాలించిన రాణి ఒకరు ఈ విషయాన్ని గమనించి, దసరా తరువాత బతుకమ్మ పండుగను నిర్వహిస్తే, ఆడపడుచులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఇంటి కోడళ్లు అందరూ ఐక్యతగా పండుగలో పాల్గొని, ఘనంగా జరుపుకోవచ్చనే భావనతో ఈ నూతన సంస్కృతికి నాంది పలికారని ప్రచారంలో ఉంది. ఈ కారణంగానే దసరా తరువాత ఐదో రోజు, పౌర్ణమికి ముందు బతుకమ్మ నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

## విషాద సంఘటన కారణంగా...

మరో కథనం ప్రకారం, సుమారు 66ఏళ్ల క్రితం దేశ్‌ముఖ్‌ల పాలనలో ఉన్న ఈ గ్రామంలో వారి గడి వద్ద బతుకమ్మను వైభవంగా నిర్వహించేవారు. బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్లే ముందు దేశ్‌ముఖ్‌ల సిపాయి తుపాకీ పేల్చడం ఆనవాయితీగా ఉండేది. అయితే ఒక సంవత్సరం, బతుకమ్మ పండుగ రోజు సిపాయి, తుపాకీ, పేల్చడం ఆనవాయితీగా ఉండేది. అయితే ఒక సంవత్సరం, బతుకమ్మ పండుగ రోజు సిపాయి తుపాకీ పేల్చడం ఆనవాయితీగా ఉండేది. అయితే ఒక సంవత్సరం, బతుకమ్మ పండుగ రోజు సిపాయి తుపాకీ, పేల్చే సమయంలో, ప్రమాదవశాత్తు మరో సిపాయికి గుండు తగిలి మృతి చెందాడు. మరణించిన సిపాయి శవాన్ని, బతుకమ్మను ఒకేరోజు ఊరగించడం మంచిది కాదని భావించి, ఆ సంవత్సరం నుంచి దసరాకు ముందు బతుకమ్మ నిర్వహణను నిలిపివేశారు. అప్పటి నుంచి దసరా తరువాత బతుకమ్మ ఆడే ఆచారాన్ని కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

## నేటి సద్దుల బతుకమ్మకు ముమ్మర ఏర్పాట్లు...

ఎడపల్లి గ్రామస్తులు సుమారు 10రోజుల ముందు నుంచే గునుగు పూలను సేకరించి, వాటితో నిలువెత్తు కంటే ఎత్తుగా పెద్ద పెద్ద బతుకమ్మలను తయారు చేయడానికి పోటీ పడ్డారు. నేడు సాయంత్రం 4గంటలకు గ్రామ మహిళలు బతుకమ్మలతో గడీ వద్దకు చేరుకుంటారు. ముందుగా గడీ ముందర ఉన్న హనుమంతుని గుడి వద్ద బతుకమ్మ ఆడిన తరువాత, వాటిని గైనిలోకి తీసుకెళ్లి అక్కడ ఆడుతారు. అనంతరం చెరువు కట్టపై నిమజ్జానికి తీసుకెళ్తారు. ఈ ఏడాది సుమారు 2వేలకు పైగా బతుకమ్మలను పేర్చి ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. తమ పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని విజయవంతం చేయాలని రామారావు దేశ్‌ముఖ్, ఎడపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా విజయదశమి వేడుకలు

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవాల్లో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శమి పూజ,ఆయుధ పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలను చేసి దసరా ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో,నియమ నిష్ఠలతో,ఆనందోత్సహాలతో జరుపుకునే పండుగ దసరా అని పేర్కొన్నారు.రాముడు రావణుని పై గెలిచిన సందర్భమున రావణ వధ,జమ్మి ఆకులకు పూజ చేయటం మన ఆనవాయితీ గా వస్తుందన్నారు.జగన్మాత అయిన దుర్గాదేవి,మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో జరుపుకున్న పండగ విజయదశమి అన్నారు.దేశం పట్ల,ధర్మం పట్ల,సంసృతి పట్ల ఆరాధన భావం పెరిగేలా ఇప్పటి తరాన్ని తయారు చేయాలి.అందుకు ప్రతీ ఒక్క హిందువు సన్నద్ధం కావాలి అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,ఎస్పీలు రావణాసుర దహనం చేసారు.ప్రతీ తల్లి జిజియా భాయ్ లా పిల్లలను ఛత్రపతి శివాజీ లా,భగత్‌సింగ్ లా పెంచాలి.ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త అప్పాల ప్రసాద్,విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్యులు పార్థ సారధి,మూర్తి ప్రభాకర్,ముప్పిడి రవి,పతికే రాజేందర్,తో పాటు పట్టణ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# గండిరామన్న సాయిబాబా ఆలయంలో దసరా వేడుకలు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ పట్టణ శివారులోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో గురువారం రోజు రాత్రి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు.సాయి పుణ్య తిథిని పురస్కరించుకొని ఆలయ పూజారులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు.అభిషేకం,అర్చన తదితర పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.మధ్యాహ్న హారతి తర్వాత పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే సాయంత్రం విజయదశమిని పురస్కరించుకొని శమీ పూజ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో సమితి అధ్యక్షుడు లక్కడి జనన్మోహన్



రెడ్డి,సభ్యులు పూదరి నరహరి,నారాయణరెడ్డి,జైపాల్ రెడ్డి, ఉప్పుల నందు,చౌదరి,కోల శంకర్,దశ గౌడ్,బాబన్న,రేఖ తదితరులతో పాటుపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి మాజీ సర్పంచ్ చేరిక

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ రూరల్ మండలంలోని డ్యాంగాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ ముక్కెర ముత్తన్న తో పాటు పలువురు నాయకులు ఆ పార్టీ కి రాజీనామా చేసి బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమణరెడ్డి,జమాల్,సత్యం చంద్రకాంత్,మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి,చిన్నయ్య,నాయకులు రమేష్, జుట్టు దినేష్,సంజీవ్,విజయ్,అశోక్,నర్సయ్య,సత్యనారా



యణ,ప్రసాద్,నరేష్ తో పాటు పాల్గొన్నారు.

# డాక్టర్ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ ప్రముఖ వైద్యులు డా.వేణుగోపాలకృష్ణ ఇటీవల ఉత్తమ పురస్కారం అందుకున్నారు.ఇప్పటికే జాతీయ,రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారిగా పలు అవార్డులు అందుకున్న ఆయన కళా రంగంలో కూడా నంది పురస్కారాలతో ప్రతిభను చాటుకున్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ గాంధీనగర్ యువత నం.46 వారు డా.నీలిమవేణుగోపాలకృష్ణ దంపతులకు పూజా కార్యక్రమాలతో పాటు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వరప్రసాద్,బంటి,యశవనత్,ఉదయ్ చంద్ర, గణేష్, నితీష్ ,తేజ,శ్రీకాంత్,వివేక్,స్వాములు,మహిళామూర్తులు,అర్య



కులు పాల్గొని డా.నీలిమ,వేణుగోపాలకృష్ణ దంపతులను అభినందించారు.

# జాతీయ వేదికపై నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/ జన్నారం : జన్నారం మండలంలోని నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో నిరూపించారు. ఈ కళాక్షేత్రానికి చెందిన విద్యార్థులు సహస్ర గౌడ్, యశోద వర్షిణి, యశోద మోక్షిత్‌లు ఈటీవీ నిర్వహించే ప్రతిష్ఠాత్మకమైన డి 20 రియాల్టీ డ్యాన్స్ షోకు ఎంపికయ్యారు. వీరు ఆ వేదికపై అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రదర్శనలకు న్యాయనిర్ణేతల నుంచి ప్రశంసలు దక్కాయి. చిన్న వయసులోనే ఇంత పెద్ద వేదికపై నిలబడి తమ ప్రతిభను చాటుకోవడం విశేషం.ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ నర్మద గౌడ్ మాట్లాడుతూ తమ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేసి ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. జన్నారం నుంచి దేశ స్థాయిలో ప్రతిభ చాటుకో



వడం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత వేదికలపై రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయంపై స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

# కాగజ్‌నగర్‌లో దసరా సంబరాలు

## త్రిశూల్ పహాడ్ గుట్టపై శమీ పూజ, రావణ దహనం



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని త్రిశూల్ పహాడ్ గుట్టపై గురువారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో షమీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ డా. పాల్వాయి హరీష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. పండుగలో భాగంగా గుట్టపై నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు ఒకరికొకరు జమ్మి పంచుకుంటూ, ఆలింగనం చేసుకుంటూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. అంతకుముందు, పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహాల నిమజ్జన శోభాయాత్రలు కన్నుల పండువగా సాగాయి. డీజే సౌండ్‌ల మధ్య యువకులు చేసిన నృత్యాలు సందడిని పెంచాయి. వెళ్లి మళ్లీ రా దుర్గమ్మ తల్లి, నీ ఆశీస్సులతో అభివృద్ధి సాధించాలి అని ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పండుగ వేళ మంచినీరు, పండ్లు పంపిణీ




ప్రజాపక్షం / సిర్పూర్ టి : దసరా పండుగను పురస్కరించుకుని హెచ్‌పి గ్యాస్ డీలర్ కుర్షిద్ హుసేన్ సామాజిక సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఉచితంగా మంచినీరు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది.పండుగ వేళ అవసరమైన వారికి తాగునీరు, పండ్లను అందించడం ద్వారా కుర్షిద్ హుసేన్ మానవతా విలువలను చాటుకున్నారు. ఆయన సేవా దృక్పథాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పద్మశాలీల అలయ్ బలయ్ ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం / కాగజ్ నగర్ : విజయదశమి (దసరా) పం డుగను పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలో పద్మశాలి భవన్ కమిటీ ఆధ్వర్యంలో అలేయ్ బలేయ్ పేరుతో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జమ్మి ఆకు పంచుకుంటూ, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నాయకులు డా. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పద్మశాలీల సేవలను కొనియాడారు. సామల సదాశివ మాస్టారు, కొండ లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయుల సేవలను గుర్తు చేస్తూ, వారి జీవితాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. పద్మశాలీలందరూ ఐక్యమత్యంగా ఉండి అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన కమిటీ సభ్యులు సింధం చంద్రయ్య, రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య, రాపెల్లి సదానందం, కొంగ సత్యనారాయణ, గుల్లపేల్లి ఆనంద్, గుల్లపేల్లి నాగేశ్వరరావు, నూతి సుదర్శన్, గడదాసు మల్లయ్య, వడ్నాల వెంకన్న, అవదూత శ్రీనివాస్, దుబ్బు శంకర్, కొంపెల్లి సుదర్శన్, సింధం శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు సుంకలింగ మూర్తి, కొప్పుల శంకర్, గడదాసు శంకరయ్య, ఒడ్డెపల్లి రామయ్య, దాసరి నారాయణ, నులిగొండ మొండి, బొద్దున సుదర్శన్, వనమల పుల్లయ్య, చిలుక లక్ష్మీ నారాయణ, మార్చర్ల శ్రీనివాస్, వనమాల చంద్రశేఖర్, కొప్పుల శ్రీ శైలం, గడదాసు మల్లేష్, భోగ వెంకటేశం, అడెపు ఓం ప్రకాష్, మహిళలు గుల్లపేల్లి భారతి, గుల్లపెల్లి లావణ్య, రాపెల్లి సంధ్యా రాణి, చెన్నూరి సునీత, ఉమాదేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# మంజీరాలోకి కొనసాగుతున్న వరద



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి గత కొన్ని వారాలుగా వరదనీరు ఎగువ ప్రాంతం నుండి ఇన్‌ఫ్లోగా వస్తున్నాయి. ప్రాజెక్టు వరద గేట్లు నిర్విరామంగా ఎత్తివేసి నీటిని మాంజీరాలోకి వదులుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నిజాంసాగర్‌లోకి ఎగువ ప్రాంతం నుండి 1.08 648 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా ప్రాజెక్టు 5 వరదగేట్లు ఎత్తివేసి 39,835 క్యూసెక్కుల నీరు మాంజీరాలోకి వదులుతున్నామని, ప్రధాన పంట కాలువకు 900 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. నిజాంసాగర్ పూర్తి నీటిసామర్థ్యం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను 1402.86 అడుగులు, 14.803 టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు.

# కేవ జిల్లా అధ్యక్షుడిగా పోటుగంటి సాయన్న



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేవ కుమ్మర ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో పోతుగంటి సాయన్న అధ్యక్షుడిగా,మారుపాక శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా,ఆరెపల్లి రాజేంద్రప్రసాద్ గౌరవాధ్యక్షుడిగా,సేర్పూర్ సత్యనారాయణ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిలారి మధుసూదన్,తాళ్లపల్లి నారాయణ,తోడిశెట్టి రవికాంత్,రాజకీయ నేత కొత్తపల్లి బుచ్చన్న,రాష్ట్ర నాయకులు జీవులికల నరహరి,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షుడిగా ఎన్నికైనా పోతుగంటి సాయన్న మాట్లాడుతూ,కుమ్మరులు విద్యా,రాజకీయ రంగాల్లో ఎదగాలని,సంప్రదాయ కులవృత్తులు కొనసాగిస్తున్న కుటుంబాలను బీసీ ఏ వర్గంలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తిరునక్షత్ర పూజలు..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలోని శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలో అర్చకులు వర్ధిపర్తి వెంకటరమణ చార్యుల ఆధ్వర్యంలో భక్తులు తిరునక్షత్ర పూజలు నిర్వహించారు.కలియుగ దేవం శ్రీ వేంకటేశ్వర స్వామి అవతరించిన రోజుగా శ్రావణనక్షత్రాన్ని పురస్కరించుకుని భక్తులు వేద మంత్రాల మధ్య అభిషేక,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం గోవిందా నామస్మరణతో మారుమోగింది.

# పెద్దపులి దాడిలో లేగదూడ మృతి

ప్రజాపక్షం /సిర్పూర్ (టి) : సిర్పూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. తాజాగా సిర్పూర్ టి మండలం, చీలపల్లి గ్రామానికి చెందిన రైతు ఏల్పుల తిరుపతికి చెందిన లేగదూడ పెద్దపులి దాడిలో మృతి చెందింది. రైతుకు చెందిన లేగదూడ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో మేతకు వెళ్లిన సమయంలో పులి దాడికి గురై ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారి (ఎఫ్‌బిఒ) సంతోష్ ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం విచారణ చేపట్టి, రైతుకు నష్టపరిహారం మంజూరు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌ఆర్‌ఒ ప్రవీణ్ కుమార్ గ్రామస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. సిర్పూర్ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నందున, గ్రామస్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెద్దపులి జాడ గమనించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి గ్రామస్తులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి వారు మహాలక్ష్మి వాడకట్టులోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దకు స్వామి వారు రథంపై ఊరేగింపుగా రాగా స్వామివారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న జంబిగద్దె వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు రవీంధ్ర్‌శర్మ శమీ చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టు ఆకును గ్రామ ప్రజలు తీసుకొని ఒకరినొకరు అలైబలై చేసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీ,దేవాలయాల కమిటీలసభ్యులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా దుర్గాదేవి నిమజ్జన వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలంలో దుర్గా దేవి నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగాశుక్రవారం నిర్వహించారు. మండలంలోని పన్నూరు, పన్నుర్ ,నాగ పెల్లి, కల్వచర్ల, బేగంపేట, సెంటినరీ కాలనీ సీ2 క్వార్టర్ లలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా ఇక్కడ నిర్వహించారు. దసరా పండుగ తెల్లవారు రోజున దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ట్రాక్టర్ పై దుర్గాదేవి విగ్రహాన్ని ఉంచి క్వార్టర్ లలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాట నృత్యాలు చేశారు. గోదావరి నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపుర్ మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డిజ్యోతి రెడ్డి, సంతోష్ యాదవ్,వీరన్న, కొప్పుల రవీందర్ రావు, జక్కుల మనోహర్‌మనోహర్ రావు, బీముని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సైపోద్దీన్ మాట్లాడుతూ..శానికి స్వాతంత్ర్యం తీసుక అందులో మొదటి వరుసలో మహాత్మ పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబాన్ని ఆదుకున్న చిన్ననాటి స్నేహితులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** చిన్ననాటి బాల్యమిత్రుడు సాగర్ రావు (ట్రినిటి స్కూల్ 2004..ssc బ్యాచ్) అనారోగ్య కారణం వలన ఒక వారం క్రితం అకాల మృతి చెందడం జరిగిందనీ, అతని భార్య గత ఐదు నెలల క్రితం మరణించడం వలన అతని కుమారుడు నికి చిన్ననాటి బాల్య మిత్రులు అండగా నిలిచి రూపాయలు 125000/, 75/కేజీ బియ్యం అతని బాబుకి ఇచ్చి ఆదుకున్నారు. స్నేహితులు జిన్నా రమణారెడ్డి సాగర్ కుమారుని చదువు పదవ తరగతి వరకు బాధ్యత తీసుకున్నారు. సాగర్ వాళ్ళ తమ్ముడు కోదటి శ్రీనివాస్ అందరికి చెప్పగానే దీనికి గాను సహకరించిన అందరి మిత్రులకు పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు జిన్నా రమణారెడ్డి, బండి అనిల్, సయ్యద్ అబ్బునసీబ్, అజయ్, జహీర్,తూముల మహేష్, శ్రీకాంత్,అభ్యుదేవ్, హరికిరణ్, సుకుమార్, రమేష్, సజ్జు,సంపత్, సుజిత్ ఎస్.ఐ,తాజ్ మరియు 10th బ్యాచ్ మిత్రలు పాల్గొన్నారు.

## కల్వచర్లలో బతుకమ్మ మెగా లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం




**ప్రజాపక్షం/రామగిరి :** దసరా పర్వదినం సందర్భంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో, శ్రీ సాయి జ్యువెలెర్స్ గోదావరిఖని వారి సహకారంతో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో 1000 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.లక్కీ డ్రా లో బూరుగు సుమలత, చెలువూరి సరోజన, గుండా లవణ్య, రాపెల్లి రాధ, కేశెట్టి ఇందిరా, వుయ్యాల కనకమ్మ లు విజేతలుగా నిలిచారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక. గ్రామ మహిళలందరిని ఒకచోట చేర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం క్లబ్ గర్వకారణం. సమాజంలో మహిళలకు ఉత్సాహం కలిగించే కార్యక్రమాలను లయన్స్ క్లబ్ తరచుగా కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు.మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడపడుచులకు గౌరవం, ఆనందం కలిగించడం ప్రశంసనీయమని అన్నారు.క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ముందుంటుంది. మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఈ బతుకమ్మ ఉత్సవం నిలిచిపోతుందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలెర్స్ సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చివరగా గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పెద్దలు, లయన్స్ సభ్యులు, మహిళలు భారీగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేసిన అందరు కలిసి జమ్మి వద్దకు బయలుదేరి ఈ వేడుకను విజయవంతం చేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని పెద్దపల్లి మండలం లోని భోజన్నపేట,చీకురై గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రులు అత్యంత పవిత్రమైనవని, ఈ ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సకల శుభాలు కలగాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ జగన్మాతను ప్రార్థించినట్లు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, లోక కళ్యాణాన్ని కాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ , జక్కుల శ్రీకాంత్, పెంచాల శ్రావణ్, త్రినేష్, గుర్రాల అనిల్, శంకర్ శ్రీకాంత్, ఈర్ల తిరుపతి, తనుగుల రాజు, శంకరి రాయమల్లు, బాలసాని నరేష్, ఆవుల సంతోష్, చొప్పరి శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన నాయకులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సునీల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సోమవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న సునీల్‌కుమార్ శుక్రవారం నగరంలోని బైపాస్ రోడ్డులోని ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు వేణుయాదవ్, ఎఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మండల పార్టీ నాయకులు గంగారెడ్డి, సాయిరెడ్డి ఉన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** గాంధేయమార్గం అందరికి అనుసరణీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం నగరంలోని గాంధీచౌక్‌లోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిదంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. మహాత్ముడు చూపిన బాటలో పయినస్తూ దేశ అభ్యున్నతికి సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, పురప్రముఖులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సాగిన మహిషాసురవర్ధిని



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మహిషాసుర మర్ధని వేడుకలు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులు దర్శనం ఇచ్చారు. కాగా మండల కేంద్రంలో గ్రామంచాయితీ కారాలయం వద్ద , కొత్త బస్టాండ్ వద్ద, మున్నూర్‌కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహాలను కమిటీ సభ్యులు ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామప్రజలను అలరించాయి. గ్రామాలలోని ప్రధాన వీధులలో అమ్మవారి శోభయాత్ర కన్నుల పండుగగా సాగింది. అమ్మవార్లకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయా కమిటీల ఆధ్వర్యంలో మహిషాసుర మర్ధని కార్యక్రమం నిర్వహించి, చెరువులలో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ స్సిటీజన్స్ దసరా సమ్మేళనం



**ప్రజాపక్షం/జగిత్యాల:** తెలంగాణ ఆల్ ఇండియా సీనియర్ సీటీన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలోల దసరా సమ్మేళనం అలయ్ బలాయ్ కార్యక్రమాలు నిర్వహించారు శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ దసరా క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు . జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకుబ్ 70వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ ఆలయి బాలాయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో సర్వమత సోదర, సోదరి భావంతో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సీటిజన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహరావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా ఆలయిబలాయ్ కార్యక్రమం ప్రతి యేటా నిర్వహిస్తుమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మత్‌రెడ్డి , ఎండీ యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, కే. సత్యనారాయణ, ఎలమిల్ల సత్తయ్య, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యాసుఫ్, జాఫర్, వజీర్, మానాల కిషన్, దేవేంధర్ రావు, నారయణ, సంజీవరావు, కరుణ, జలజ, జిల్లా డివిజన్, మండలాల సీనియర్ సీటిజన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, అమ్మ రేకుల పల్లి లక్ష్మి నర్సమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నికయోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్, శుక్రవారం రోజు ఎమ్మెల్యే భూపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు



**మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం రోజు దసరా పండుగ సందర్భంగా వీడీసీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం నుంచి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో శావ ను ప్రత్యేక రథంపై మండపం వద్దకు తీసుకువచ్చి అక్కడ శమీ (జమ్మి) చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుక్షేత్రంలో పాండవులు శమీ చెట్టుకు పూజలు చేసి ఆయుధాలు చేతపట్టి విజయం సాధించారని స్థానిక ప్రజలు తెలిపారు. విజయానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం దసరా పండుగ నిర్వహిస్తారన్నారు. అనంతరం అక్కడ రాముని విగ్రహం రావణాసురుడి విగ్రహాన్ని విద్యుత్ దీపాల బాణంతో రావణాసురున్ని సంహరించడం ప్రజల్ని ఆకట్టుకుంది. అనంతరం ప్రజలు ఒకరికొక్కరూ జమ్మి ఆకులను ఇచ్చి పుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె (హరిపూర్)లో గురువారం వీడీసీ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి గ్రామాల్లోని యువతీ యువకులు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనగా అధ్యక్షులు బీరయ్య గ్రామప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మి ఆకులను సాంప్రదాయం ప్రకారం ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంజిత్‌కుమార్, శంకర్, మల్లేష్, రాజేశ్వర్, రాజకుమార్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు దసరా వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు గ్రామాల్లో గురువారం ఉదయం నుంచే ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు వాహనాలను, ఆయుధానాలను శుభ్రపరిచి పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రజలు గ్రామాలలోని ఆలయాలకు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నా పెద్ద తేడా లేకుండా జమ్మి (బంగారం) పంచుకొని ఒకరికొకరు ఆప్యాయతలతో అలాయ్ బలాయ్ తీసుకొని దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎఆర్పి క్యాంప్, జైతాపూర్, ఎడపల్లి గ్రామాలలో నిర్వహించిన దసరా ఉత్సవాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. గ్రామ శివారులలో రావణుని భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు, పెద్దలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. పది రోజుల పాటు భక్తులు ఉపవాప దీక్షలతో విశేష పూజలు, కుంకుమార్చనలు, యజ్ఞ హోమాలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారిని కొలిచారు. గురువారం దసరా పండగ ఉండటంతో అమ్మవారి నిమజ్జనం గురువారం కాకుండా శుక్రవారం నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో దసరా పండగ రోజు నిమజ్జన నిర్వహించగా, జాన్కంపేట్, ఎంఎస్సీ ఫారం, మంగల్‌పహాడ్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాలలో శుక్రవారం దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జైతాపూర్‌లో సాంప్రదాయబద్ధంగా యువకులు, యువతులు, చిన్నారులు, మహిళలు, నృత్యాలు చేస్తూ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారాతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం ప్రారంభమైన శోభయాత్ర రాత్రి





వరకు కొనసాగింది. అనంతరం బాసరలోని గోదావరి నదిలో అమ్మవారిని నిజమ్జనం చేశారు.

## అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శప్రాయం



**ప్రజాపక్షం /పెంచికలపేట్ :** మండలంలోని ఎల్కపల్లి, అగర్‌గూడ, చెడ్వాయి, పోతేపల్లితో పాటు పలు గ్రామాలలో విజయదశమిని పురస్కరించుకుని ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బౌద్ధులు, అంబేద్కర్ అనుచరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకున్నారు. దీనిని అశోక విజయదశమిగా కూడా పిలుస్తారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్, అంబేద్కర్ విజయదశమి రోజునే, నాగ్‌పూర్‌లోని దీక్షాభూమి వద్ద లక్షలాది మంది అనుచరులతో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించి, ఈ దినానికి చారిత్రక ప్రాధాన్యతను కల్పించారని పేర్కొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన మార్గం ఈ తరానికి, భావితరాలకు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ దినోత్సవం భారతదేశంలో బౌద్ధ ధర్మానికి పునరుజ్జీవం తెచ్చిన చారిత్రక దినంగా చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా వంగిన ట్రాన్స్‌ఫార్మర్



**ప్రజాపక్షం /కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఒక ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా వాలిపోయింది. భారీ వర్షాల కారణంగా డ్రెయిన్ గోడ కూలిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఒక వైపునకు వంగిపోయిందని స్థానికులు తెలిపారు. ఈ విషయం గురించి కాలనీవాసులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శేఖ్ దస్తగీర్ గత కొన్ని రోజులుగా విద్యుత్ ఎఇకి తెలియజేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టలేదని వారు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోతే చుట్టుపక్కల నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని మాజీ చైర్మన్ దస్తగీర్ హెచ్చరించారు. విద్యుత్ శాఖ తక్షణమే మరమ్మతు పనులు చేపట్టకపోతే, తీవ్రంగా ఆందోళన చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా సామ్రాట్ అశోక విజయదశమి ఉత్సవాలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సామ్రాట్ అశోక చక్రవర్తి విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సామ్రాట్ అశోకుని చిత్ర పటాలు చేతుల్లో పట్టుకొని ఆయనకు గౌరవాంజలులు సమర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం వక్తలు కోమిరె శ్రీధర్ మాట్లాడుతూ.. అశోకుడు భారత చరిత్రలో మహానుభావుడిగా నిలిచారని, కాళింగ యుద్ధం అనంతరం బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి, శాంతి, అసింహ, సమానత్వ భావనలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. గౌతమ బుద్ధుడు చూపిన మార్గమే అశోకుని జీవితాన్ని మార్చిందని గుర్తు చేశారు. అనంతరం కోమిరె రమేష్ మాట్లాడుతూ.. బుద్ధుని బోధనలు, అశోకుని ఆలోచనలు, అంబేడ్కర్ చూపిన మార్గం, సమాజానికి నేటికి ప్రేరణగా నిలుస్తున్నాయని, యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని శాంతి, సౌహార్ద్రం, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషన్, న్యావనంది బాబు, సిఎచ్ గంగాధర్, నల్ల రవి, మోత్కు భూమన్న, మస్త ఉపేందర్, మామిడి రాజు, స్థానక యువత పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండిని తాళాలు పగులగొట్టి హుండిలోని నగదును దోచుకెళ్లారు. హుండిలో దాదాపు వెయ్యి రూపాయాల లోపు నగదు హుండి ఉండవచ్చునని ఆలయ జూనియర్ అసిస్టెంట్ రఘు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఇదే మాదిరిగా పలు మార్లు దొంగతనాలు జరిగాయి. ఈసారి కూడా పాత నేరస్తులే, చోటా మోటా దొంగలే ఈ చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఆలయ ఈవో వేణు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ 156వ జయంతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం మహాత్మ గాంధీ 156వ జయంతిని, మాజీ ప్రధాన మంత్రి, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతిలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లోని విగ్రహాలకు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి మహాత్మ గాంధీ అనేక ఉద్యమాలను నిర్వహించాడని శాంతి, అహింసా ద్వారా పోరాటం చేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన గొప్ప మహానీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఇంత గొప్ప పోరాటాలు చేసి మన దేశాన్ని స్వతంత్ర్య దేశంగా ప్రకటింపచేసిన మహానీయుని స్మరిస్తూ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని అన్నారు.



## ప్రారంభమైన సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు, 21వ సత్సంగం శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవ వేడుకలను బాబా సత్సంగం శుక్రవారం నుంచి 5వరకు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి బాబా నామస్మరణ కార్యక్రమం చేపట్టారు. సచ్చరిత, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. నేడు స్వచ్చిరతపై వివరణ, 5న సద్గురువుల పటాలను ఊరేగింపు, బాబా వలన కలిగిన అనుభవాలు , బాబా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, క్విజ్ ఫైనల్స్, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వెంకటేశ్వర శర్మ తెలిపారు.

## బాపు నగర్ జిపి ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండటంతో ప్రజలు బెంబెలెత్తుతున్నారు. ప్రతీరోజు ఎక్కడో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఎడపల్లి మండలంలోని బాపు నగర్ జిపి ట్రాక్టర్ బ్యాటరినీ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గతంలో సైతం ఇదే జిపి ట్రాక్టర్ బ్యాటరిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గతంలో సైతం ఇదే జిపి ట్రాక్టర్ బ్యాటరిని, టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇలా జిపి ఆస్తులు చోరికి గురవడం తమకు ఆందోళన కలిగిస్తుందని సెక్రెటరీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు– సర్వత్రా భక్తపరవశం



## దుర్గామాతను దర్శించుకున్న ఎంపి రఘునందన్ రావు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఏర్పాటు చేసిన దుర్గామాతను శుక్రవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు,కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండితులు రాము శర్మ గారిచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ రాధా మల్లేష్,మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అజయ్, కుమ్మరి నాగరాజు, శ్రీకాంత్, బాలకృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, దుర్గామాత దీక్ష తీసుకున్న మాతలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రేగోడ్:**దసరా సంబరాలు గురువారం రేగోడ్ తో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా జరిగాయి రేగోడ్ లో నిర్వహించిన దసరా వేడుకల్లో జమ్మి



చెట్టుకు పూజలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు ఒకరి నోకరు కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## రేగోడ్ లో దుర్గామాత నిమజ్జనాలు



**ప్రజాపక్షం/రేగోడ్:** దేవీ నవరాత్రుల్లో భాగంగా రేగోడ్ తో పాటు అయా గ్రామాల్లో పూజలు అందుకున్న దుర్గాదేవి విగ్రహులను శుక్రవారం వైభవంగా నిమజ్జనం చేశారు రేగోడ్ లో నిమజ్జనం ఉత్సవాలు వైభవంగా చిన్న పిల్లలతో అటపాటలతో విన్యాసాలతో వైభవంగా జరిగాయి.

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొడపాక, సీతానగర్ గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దుర్గామాత నిమజ్జనం శోభాయాత్రలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల నాయ



కులతో కలసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళతో కలసి కోలాటం ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దుర్గామాత శోభయాత్ర పాల్గొన్నడం సంతోషంగా ఉంది అన్నారు. అమ్మవారి



ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు సంగప్ప, సంజీవ రెడ్డి, బద్రి మల్లేశం వెంకట్ రాములు, నాయకులు కాశినాథ్ రావు, బెజగం శంకర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, భూషణం చారి, భాషప్ప, కృష్ణ, సాయి వర్ధన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండల కేంద్రంలో దుర్గా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సిలాంకోట దొడ్డి ముందల ఏర్పాటు చేసిన దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శిలాంగ్ కోట ప్రవీణ్ శర్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా తొమ్మిది రోజులు పూజలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం సాయంత్రం పురవీధుల గుండా ఆటపాటలతో శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9రోజులు పూజలు అందు



కొని శుక్రవారం జరిగిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర అంగరంగవైభవంగా జరిగింది. దీంతో ప్రధాన వీదులగుండా కన్నుల పండగగా సందడి కనిపించింది. భవాని ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు గుల్లయ్యగారి సుదర్శన్, సుజాత దంపతులు లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం అమ్మవారిని గ్రామ పెద్దచెరువులో నిమజ్జనం చేశారు.

## లడ్డూ కైవసం చేసుకున్న శ్రీనివాస్‌గౌడ్ దంపతులు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శోభాయాత్రలో అమ్మవారి లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన బొంది శ్రీనివాస్‌గౌడ్ లక్ష్మి దంపతులు రూ. లక్షా19వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు లడ్డూను అందజేసి శాలువాలతో సన్మానించారు. అమ్మవారి లడ్డూను కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులిరవి, మాజీ ఆలయ కమిటీ అద్యక్షులు బాసంపల్లి శ్రీధర్‌గౌడ్, గంగుల రాంరెడ్డి, గుల్లయ్యగారి సుదర్శన్, బోను గోపాల్, రవి, కళ్యాణ్, కమటాల శ్రావణ్‌కుమార్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జింక వెంకటేశ్, భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండపాకః** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో నిత్యం పూజలందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర కుకునూరుపల్లి కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం శోభాయమానంగా కొనసాగింది.కుకునూరుపల్లి మండల కేంద్ర ంలోగౌడసంఘంఆధ్వర్యం లోశోభాయాత్రలో మహిళలు కోలటాలతో ఆడి పాడి అలరించారు. గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహాలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :**మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ఐదు దుర్గామాతాలను ఏర్పాటు ఏర్పాటు చేసుకోవడం అయ్యింది. అందుకు ఒక్కొక్క దుర్గామాతకు గాను రెండువేయిల చొప్పున 10000=00 పదివేల రూపాయలు విరాళంగా గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి ఇవ్వడం జరిగింది. శ్రీదుర్గా భవాని కృప చల్మెడ గ్రామ ప్రజలపై వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గా భవాని మాలాధారణ స్వాములు, ఆకుల మహిపాల్ జిగిరి బాలయ్య, దొంతరాబోయిన రాజు, సంగెపు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

## చిల్వర్ గ్రామంలో విషాదం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం సిల్వర్ గ్రామంలో దసరా పండుగ రోజు విషాదం చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిల్వర గ్రామానికి చెందిన మూడబోయిన యాదయ్య 35 హైదరాబాద్లో జీవనం కొనసాగిస్తూ దసరా పండుగకు సొంత గ్రామానికి వచ్చి మాందాపూర్ గ్రామ శివారులో గల చెన్నై కుంట బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశత్తు నీట మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవాన్ని జోగిపేట ప్రభుత్వాసుపత్రి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## మిషన్ భగీరధ నల్ల పైపు బహూకరణ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలో రైలాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణం లేనందువలన నీటి ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు పోచాగౌడ్ నేనున్నామంటూ ముందుకు వచ్చి మిషన్ భగీరథి పైప్ లైన్ బెండల్ శుక్రవారం గ్రామానికి అందజేయాటం జరిగింది. ఈ పైప్లైన్ తో గ్రామస్తులకు నీటి ఇబ్బందులు తీరుతుందని గ్రామస్తులు తెలియపరచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పోచాగౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో కొన్ని ఇళ్లలో మిషన్ భగీరథ నీటి ఇబ్బందున్న మాట వాస్తవమేనని దానికి పోచ గౌడ్, ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి రాములు, నాయిని సత్యం, వడ్ల బిక్షపతి, నవీన్ గౌడ్, చంద్ర రెడ్డి, చాకలి యాదయ్య, కుమ్మరి రాజు, కుమ్మరి సుధాకర్, బ్యాగరీ ప్రభాకర్, కుమ్మరి సంపత్, బ్యాగరి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన సోదరులకు సన్మానం

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఇటీవల విడుదలైన గ్రూప్ 1,గ్రూప్2 ఫలితాల్లో మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన సీత లక్ష్మీ కొమురయ్య దంపతుల కుమారులు సీత వెంకటేష్,హరికృష్ణలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించిన సంధర్భంగా శుక్రవారం గ్రామానికి చెందిన పూర్వ (ప్రైవేట్) ఉపాధ్యాయుడు చెప్యాల సంతోష్ కుమార్ ఉద్యోగాలు సాధించిన వెంకటేష్,హరికృష్ణలతో పాటు వారి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండ సమయాన్ని వృధా చేయకుండా ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని కోరారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం




**ప్రజాపక్షం/చేర్యాలః** తోటి బాల్య మిత్రుడు స్వర్గం సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్నికి ఆకునూరు జడ్పీ హెచ్ఎస్ 1996–97 పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు, సత్యం కుమార్తెల పేరు మీద ఒక లక్ష రూపాయాలను ఫీక్స్ డిపాజిట్ చేశారు.శుక్రవారం ఆకునూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వారి కుమార్తెలకు అకౌంట్ బుక్ను అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మిత్రులు మాట్లాడుతూ సత్యం అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో పాటు ఆ కుటుంబానికి తమ బ్యాచ్కు తీరని లోటని ఆయన సేవలు మారవలేనివాని, తన కుటుంబాన్నికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు.

## పుట్టిన ఊరికి సేవ చేయడంలో సంతృప్తి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** పుట్టిన ఊరికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని,గ్రామానికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ప్రముఖ వ్యాపారవేత్త అయిలేని వెంకటేశ్వర్రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన ముఖ ద్వారం వద్ద సుమారు 15లక్షలతో నిర్మించిన కమాన్ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో ఒక గుర్తింపు తెచ్చుకొని ఎపి ఎక్స్ప్లోజెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చైర్మన్గా కొనసాగుతూ గ్రామానికి సేవ సేయడం తనకెంతో సంతృప్తిగా ఉందన్నారు. గ్రామంలోని పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు,స్కూల్ బ్యాగ్స్ అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## దాడికి పాల్పడ్డ వ్యక్తులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు

**ప్రజాపక్షం/జగదవ్పూర్:** జగదేవ్పూర్ మండలంలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో జగదేవ్పూర్ గ్రామానికి చెందిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గురువారం పీర్లపల్లి గ్రామానికి చెందిన దేవి మహిపాల్ పై వ్యవసాయ భూమి వద్ద బాట విషయంలో జగదేవ్పూర్కు చెందిన బచ్చలి ఎల్లయ్య, మహేష్, మల్లయ్యలు కులం పేరుతో దూషిస్తూ కర్రతో దాడి చేసినట్లుగా గురువారం పోలీలకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎసిపి నర్సింహులు సంఘటన స్థలాన్ని సందర్శించి విచారణ నిర్వహించారు.

## అమర్నాథ్ సేవా సమితి ఖ్యాతి విశ్వ వ్యాప్తం



మాజీ మంత్రి హరీష్రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట అంటే సేవకు పెట్టింది పేరని,. సిద్దిపేట నుండి ప్రారంభమైన అన్నదానం ఎల్లలు దాటి అమర్నాథ్, అయోధ్య వరకు కొనసాగుతుందని మాజీ మంత్రి హరీష్రావు అన్నారు. సిద్దిపేట మట్టిలో ఏంతో మహాత్మం ఉందన్నారు. సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డు అయ్యప్ప ఆలయంలో సమీపంలో నిర్మించతలపెట్టిన అమర్నాథ్ సేవసమితి భవన భూమి పూజ కార్యక్రమంలో హరీష్రావు పాల్గొని మాట్లాడారు. అమర్నాథ్ సేవా సమతి సర్వజన హితమన్నారు. అమర్నాథ్ సేవాసమితి స్ఫూర్తి కేదారిరాథ్, ఆయోధ్య, సిద్దిపేట అన్నం భక్తులకు అందుతుందన్నారు. సిద్దిపేట అంటే సేవకు, సామాజిక, ధార్మికహ, అధ్యాత్మికతకు నిలయంగా మారిందన్నారు. నేడు భవనం భూమి పూజ చేయటం భవనం నిర్మించ తలపెట్టిన సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించాలి. అన్నదాన సేవాసమితికి తన సంపూర్ణ సహాకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అమర్నాథ్ సేవాసమితి నాయకులు చీకోటి మదుసూదన్,కాశీనాథ్, శ్రీనివాస్, శరభయ్య, మాంకాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మ



**ప్రజాపక్షం/పావన్నపేట:** ఏడుపాయల్లో గురువారం దేవి శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా ముగిసాయి. చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఉదయం ఏడుపాయల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రాల మధ్య వన దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని, పల్లకిపై ఉంచి సుహాసిని రెడ్డి, మదన్ రెడ్డిలతో పాటు భక్తులు పల్లకి మోస్తూ, గోకుల్ షెడ్డు నుండి రాజ గోపురం వరకు ఊరేగించారు. అనంతరం గంగమ్మకు పూజలు చేసి, మంజీర నదిలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేసి, నిమజ్జనం చేశారు.

### పోటెత్తిన భక్తులు

శరన్నవ రాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను ఏడుపాయలకు తీసుకొచ్చి, శుక్రవారం మంజీర నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఏడుపాయల జన సంద్రంగా మారింది. రెండవ బ్రిడ్జిపై ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో వాహనాలకు అంతరాయం ఏర్పడింది. వలువురు భక్తులు సెల్ఫీలు దిగుతు సందడి చేశారు. పావన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ దగ్గరుండి ట్రాఫిక్ క్లియరెన్స్ చేశారు. భక్తులు రాజ గోపురం లోని దుర్గమ్మను దర్శించుకొని పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బిఆర్ఎస్ లో చేరిక



**ప్రజాపక్షం/గజ్వేల్:** తూప్రాన్ కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి శుక్రవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ప్రతాప్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు నేతలు కుమ్మరి రమేష్, బలరాం రెడ్డి తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు సతీష్ చారి, నేతలు కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణ, వెంకటేష్ యాదవ్, ముజీబ్, జయరాంలు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ను కలిసిన మాజీ చైర్మన్లు

**ప్రజాపక్షం/గజ్వేల్:** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును దసరా పర్వదిన సందర్భంగా గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మాదాసు శ్రీనివాస్, మాదాసు అన్నపూర్ణ లు శుక్రవారం కలసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వారు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు.

## జమ్మి పూజలో అడిషనల్ డిసిపి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** విజయదశమి వేడుకలను పురస్కరించుకొని నిజాంపేట మండలం వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి సన్నిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాచకొండ అడిషనల్ డిసిపి నంద్యాల నరసింహారెడ్డి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. ప్రాచీన చరిత్ర కలిగిన దేవాలయంలో వేడుకలు జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజ గౌడ్, స్థానిక ఎస్సై రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి,సభ్యులు బాజా రమేష్ , గ్రామస్తులు ఉన్నారు.